హైదరాబాద్ వార్త



# 'చౌరస్తా' మలుపులు...వాహనదారుల తిప్పలు!

- గత ప్రభుత్వ నిర్వాకంతో ఇబ్బందులు
- దూరంగా యూటర్న్‌లతో సమయం వృథా
- ఉన్నతస్థాయి అధికారులు పరిశీలించాలని విజ్ఞప్తులు



లోయర్‌ట్యాంక్ ప్రధానరోడ్డులో మూసివేసిన మలుపు..



ట్రాఫిక్‌జాంతో కిక్కిరిసిన వాహనాలు

**హైదరాబాద్,మే14, ప్రభాతవార్త:** నగర రోడ్లపై చౌరస్తాలను తొలగించి ఎక్కడో ఒక చోట మరింత దూరంగా ఉన్న 'యూటర్న్'లతో వాహనదారులు నష్టపోతున్నారు. కూడళ్లు అన్నింటికి సెంటర్‌పాయింట్‌గా ఎంతో ప్రయోజనం ఉండేది. గత ప్రభుత్వం నిర్వాహకంతో వాటిని మూసేసి గందరగోళంగా ఏర్పాటుచేయడంతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎలాంటి ట్రాఫిక్‌సిగ్నల్స్ లేకుండా ఫ్రీరైట్‌లా ఉండడంతో ఎదురుగా వచ్చే భారీస్థాయి వాహనాలతో ప్రమాదాలు జరిగిన ఘటనలు లేకపోలేదు. భయభయంగా టర్న్ తీసుకోవాలిన దుస్థితి ఏర్పడింది. చౌరస్తాలతో అలాంటి ఇబ్బందులు లేకుండా ఒక్కసారి దాటేస్తే గమ్యం చేరేలా ఉండేదని అభిప్రాయడుతున్నారు. ఏ కారాణాలతో మార్పులు చేశారో అర్థంకానీ పరిస్థితి. అంతేకాదు ఫ్రీలెఫ్ట్ జాడనే కనపడకపోవడం కొసమెరుపు.

**ఎందుకిలా..ప్రమాదాలు పసిగట్టరా...**

ఫ్రీలెఫ్ట్ అనేది ఎక్కడ కూడా కనిపించదు. ఏదైతే చౌరస్తాగా భావిస్తామో...అక్కడ రోడ్డంతా నిండిన వాహనాలతో గజిబిజి గందరగోళమైన పరిస్థితి. ముందుకు వెళ్లాలనుకునే వాహనదారులు కూడా ఫ్రీలెఫ్ట్‌లో వా సిగ్నల్ కోసం వేచి చూస్తుంటున్నారు. పక్కన ట్రాఫిక్ పోలీసులు ఉన్న చర్యలు తీసుకోకుండా ప్రేక్షకపాత్రనే పోషిస్తున్నారు. సోమాజిగూడ, ఖైరతాబాద్, ట్యాంక్‌బండ్, లోయర్‌ట్యాంక్‌బండ్, విద్యానగర్, అంబర్‌పేట, తిలక్‌నగర్, బంజారాహిల్స్, సికింద్రాబాద్, ఉప్పల్, మలక్‌పేట, ఎల్‌బినగర్‌తో పాటు ఆయా ముఖ్యమైన ప్రాంతాల్లో అధిక వాహనాలరద్దీ ఉన్న మార్గాల్లో అర్థంకాని యూటర్న్‌లతో తీవ్ర అవస్థలు పడుతున్నారు. విద్యానగర్ నుంచి లోయర్‌ట్యాంక్‌బండ్ మీదుగా ఉన్న స్టీల్ ఫ్లైఓవర్ బ్రిడ్జి దాటక కూడా ఎడమ వైపు వెళ్లడానికి ట్యాంక్‌బండ్ గోడలు దాటి రావాల్సి ఉండడంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పక్కన ఉన్న రోడ్డుకు వెళ్లడానికి పెట్రోల్, సమయం వృధాతో పాటు ట్రాఫిక్‌జాంతో తంటాలు పడాల్సి వస్తుందని మండిపడుతున్నారు. ఇక రైట్‌లెఫ్ట్‌లకు చిన్నపాటి ఆంక్షలు కూడా కనపడకపోవడం ఏంటని వాహనదారులు ప్రశ్నిస్తున్నారు. జాతీయ రహదారిపై కూడా ఎన్నో మలుపులు చోటు చేసుకున్నాయి. ఎదురుగా ఏ వాహనం లేదని ముందుకు వెళ్తే ప్రమాదాలు దక్కుతాయా? అని బాధను వ్యక్తం చేస్తున్నారు. వేగంగా దసూకవస్తున్న వాహనాలతో నిత్యం నరకం ప్రాణాలను అరచేతిలోకి పెట్టుకుని రాకపోకలు సాగించాల్సిందేనా అని భయాందోళన చెందుతున్నారు నగరజనులు.

**ఇలా ఉంటేనే భద్రత..**

గతంలో ఉన్న క్రాస్‌రోడ్లు యాథవిధిగా అమలు చేయాలని కోరుతున్నారు. అన్నివైపుల వెళ్లేందుకు అవి సరిగ్గా ఏర్పాటు చేసినవి. ఎలాంటి ఆందోళన చెందకుండా ఒకటిరెండో ఉన్నా...సిస్టంమెటిక్‌గా ఉండేవి. ఒకేసారి సిగ్నల్స్ దాటవచ్చని, ఎదరు వాహానాలతో బేంబేలేత్తేవాల్సిన అవసరం కానరాదు. సమయం ఆదా అవడమే కాకుండా పెట్రోల్, డిజిల్ ఎంతో తగ్గుతుందని అభిప్రాయపడుతున్నారు. ఫ్రీలెఫ్ట్, రైట్‌లలో గందరగోళం చోటుచేసుకోదు. ముఖ్యంగా ఫ్లైఓవర్‌లు దాటకనే పది, ఇరవై అడుగుల దూరంలో సూచికలతో కూడిన పెద్ద బారికేడ్లు, రబ్బరు దిమ్మెలతో టర్నింగ్‌లు ఏర్పాటు చేయడం వాహనదారులకు ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొంటున్నారు. విద్యానగర్ నుంచి లోయర్‌ట్యాంక్‌బండ్‌పైకి ఉన్న నాయిని నరసింహారెడ్డి స్టీల్‌బ్రిడ్జిపై నుంచి రాకపోకలు సాగించడంతో ఒక చోట టర్నింగ్ ఏర్పాటు చేసిన ప్రయోజనం లేకుండా పోతోంది. ఉదయం, సండే, సెలవు రోజుల్లో మూసివేయడంతో చాలా ఇబ్బందులు తలెత్తుతున్నాయాన్నారు. ట్రాఫిక్ రద్దీ తప్పించుకునేందుకు బ్రిడ్జి ఉన్న ఆతర్వాత యాథవిధిగా ట్రాఫిక్‌సమస్యలతో అదే సమయం పడుతుంది. శాశ్వాతంగా తెరచి ఉంచాలని అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా వన్‌వేలను డబులుగా మార్చడంతో చాలా మేలని సూచిస్తున్నారు. ఉన్నతాధికారులు ఆయా జాతీయ, ప్రధానమార్గాల్లో పర్యటించి పరిశీలించి తగు చర్యలు చేపట్టాలని ముక్తకంఠంగా వాహనదారులు కోరుతున్నారు.

# పార్కు స్థలం కబ్జాను పరిశీలించిన హైడ్రా కమిషనర్

**- అనుమతి లేకుండా ఎలా బ్లాస్టింగ్ చేస్తారని ఆగ్రహం - ఇరువర్గాలు డాక్యుమెంట్లతో ఆఫీసుకు రావలన్న కమిషనర్**



మణికొండ డాలర్‌హిల్స్ కాలనీలో పార్కు స్థలం కబ్జాను పరిశీలిస్తున్న హైడ్రా కమిషనర్ రంగనాథ్ దృశ్యం.

**నార్సింగి, మే 14 ప్రభాతవార్త :** మణికొండ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న డాలర్ హిల్స్ కాలనీ పార్కు స్థలం కబ్జాను బుధవారం హైడ్రా కమీషనర్ రంగనాథ్ పరిశీలించారు. కొంత మంది ప్రైవేటు వ్యక్తులు డాలర్‌హిల్స్ కాలనీలో ఉన్న పార్కును కబ్జా చేస్తున్నారని, బండరాళ్లను డిటోనేటర్లు పెట్టి పేలుస్తున్నారని కాలనీ ప్రతినిధుల బృందం హైడ్రాకు ఫిర్యాదు చేసింది. ఈ ఫిర్యాదు మేరకు బుధవారం పార్కు స్థలంలో జరుగుతున్న పనులను పరిశీలించారు. నిర్మాణదారులను పిలిచి ఈ స్థలం మీకు ఎలా వచ్చింది? కోర్టులో కేసులు నడుస్తుంటే ఎలా పనులు చేస్తారని హైడ్రా కమీషనర్ రంగనాథ్ ప్రశ్నించారు. ఏ రకమైన ఆర్డర్ గాని, అనుమతి గాని లేకుండా పనులు చేయడం కోర్టు ధిక్కరణ కిందికి వస్తుందని, వెంటనే పనులు ఆపివేసి మీ వద్ద ఉన్న డాక్యుమెంట్లను తీసుకొని హైడ్రా కార్యాలయంకు రావాలని సూచించారు. అనుమతులు లేకుండా ఎలా బ్లాస్టింగ్ చేస్తారని, దరఖాస్తు చేసుకుంటే సరిపోదని, సంబంధిత శాఖ అధికారుల నుంచి అనుమతులు పొందిన తరువాత బ్లాస్టింగ్ చేయాలని నిర్మాణదారుడిపై హైడ్రా కమీషనర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అనుమతులు పొందకుండా బ్యారికేడ్లు పెట్టడం, బ్లాస్టింగ్ చేయడం, నిర్మాణాలు ప్రారంభించడం చట్టరిత్య నేరం అవుతుందని కమీషనర్ రంగనాథ్ పేర్కొన్నారు.

**పార్కు స్థలం కబ్జాను అడ్డుకోవాలి : కాలనీ ప్రతినిధులు**

పుప్పాలగూడ సర్వే నెంబర్లు 104/పి, 106, 113లలో 13,440 స్క్వయర్‌యార్డ్స్ స్థలంలో 1997-98సంవత్సరంలో హుడా అనుమతిని పొంది డాలర్‌హిల్స్ లేఔట్ చేయడం జరిగిందని కాలనీ అధ్యక్షులు విజయ కరుణాకర్, కార్యదర్శి పీటర్ మ్యాక్స్, ప్రతినిధులు భువనేశ్వర్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, పాండురంగమూర్తి, రాజా రామ్మోహన్ రాయ్‌లు వివరించారు. ఇందులో పార్కులు, కమ్యూనిటీ హాళ్లు, రోడ్లకు సైతం స్థలం వదిలామని వివరించారు. వ్యవసాయ పొలాలకు సంబంధించిన స్థలాలు కూడా ఉండేవన్నారు. మా కాలనీలో పార్కు కోసం వదిలిన స్థలంను ఇటీవల తాము కొన్నామని పేర్కొంటూ కొంత మంది వచ్చి ఇక్కడ ఎలాంటి అనుమతులు పొందకుండానే బ్లాస్టింగ్‌లు, నిర్మాణాలు చేపడుతున్నారని తెలిపారు. సంబంధిత అధికారుల బృందం పూర్తి డాక్యుమెంట్లు పరిశీలించి, తగు న్యాయం చేయాలని కాలనీ ప్రతినిధుల బృందం కోరారు.

**పార్కు స్థలం తాము కొనలేదు :**

పార్కు స్థలం తాము కొనలేదని, వ్యవసాయ భూమిని కొని, ప్రభుత్వ శాఖల అనుమతులు తీసుకొని పనులు చేసుకుంటున్నామని నిర్మాణం దారు రాఘవేందర్‌రావ్ తెలిపారు. కాలనీ వాసులు తమపై హైడ్రాకు తప్పుడు ఫిర్యాదులు చేశారని, తమ వద్ద ఉన్న అన్ని రకాల డాక్యుమెంట్లు హైడ్రా అధికారుల ముందు పెట్టి, తదుపరి పనులు చేస్తామని వివరించారు.

# ట్రాన్స్‌జెండర్‌లకు జీవన భృతి కల్పించేందుకు ప్రభుత్వం కృషి

-జిహెచ్ఎంసిలోనూ ఉపాధి కల్పనకు చర్యలు తీసుకుంటాం
-అడిషనల్ కమిషనర్లు స్నేహ శబరీష్, చంద్రకాంత్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న అడిషనల్ కమిషనర్ స్నేహశబరీష్, చంద్రకాంత్‌రెడ్డి, యాదగిరిరావు తదితరులు

**హైదరాబాద్, మే 14,ప్రభాతవార్త:** సమాజంలో ట్రాన్స్ జెండర్ లకు గౌరవమైన జీవన భృతి కల్పించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోందని అడిషనల్ కమిషనర్లు స్నేహ శబరీష్, చంద్రకాంత్ రెడ్డి లు అన్నారు. బుధవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలోని పన్వర్ హాల్ లో ట్రాన్స్‌జెండర్‌ల ప్రతినిధులు, ఎన్.జి.ఓలతో యు.సి.డి విభాగం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ట్రాన్స్ జెండర్‌ల సేవలను జీహెచ్ఎంసీలోని వివిధ విభాగాలలో వినియోగించే అంశంపై వారి సూచనలు, అభిప్రాయాలను తీసుకున్నారు. ఈ సందర్భంగా స్నేహ శబరీష్ మాట్లాడుతూ... ట్రాన్స్ జెండర్ ల ఆసక్తి, అర్హతల మేరకు జీహెచ్ఎంసీలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడానికి చేపట్టే చర్యల్లో భాగంగా ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జీహెచ్ఎంసీలో మాత్రమే కాకుండా ఇతర విధాల ఉపాధి పొందడానికి వారికి శిక్షణలు కూడా ఇస్తారని తెలిపారు. యు.సి.డి చంద్రకాంత్ రెడ్డి మాట్లాడుతూ జీహెచ్ఎంసీలో పలు ఉద్యోగ అవకాశాలు, ట్రాన్స్ జెండర్ వినియోగించుకొని ఆర్థికంగా నిలదొక్కుకోవాలన్నదే ముఖ్యమంత్రి నిర్ణయమని, అందుకు తమ తమ విద్యా అర్హతలు, నైపుణ్యత, ఆసక్తుల మేరకు అనువైన రంగాన్ని ఎంచుకోవాలని, దానికి తగ్గట్టుగా శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించడానికి చర్యలు తీసుకోనున్నట్లు వివరించారు. ఉద్యోగ అవకాశాలుకు అర్హత లేని ట్రాన్స్ జెండర్లను స్వయం సహాయక గ్రూపులు ఏర్పాటు చేసి ఆర్థిక ఎదుగుదలకు దోహద పడే విధంగా కూడా జిహెచ్ఎంసి కృషి చేస్తుందన్నారు. ఇప్పటికే మూడు ట్రాన్స్ జెండర్‌ల ఎస్.హెచ్.జి గ్రూపులను ఏర్పాటు చేసి బ్యాంకు లింకేజీ లభించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సెక్యూరిటీ గార్డ్స్, క్లీన్ డ్రైవ్ అమలులో గ్రీన్ మార్షల్స్, పార్కులు, హెచ్.ఎం.డబ్ల్యూ.ఎస్ అండ్ ఎస్.బి రిజర్వాయర్ల వద్ద, స్పోర్ట్స్ గ్రౌండ్స్ వద్ద సెక్యూరిటీ గార్డ్ లుగా, మెట్రో స్టేషన్ లో ఉద్యోగ అవకాశాలు, అమృత్ స్కీం కింద నీటి నాణ్యత పరీక్షలో సహకారం, శిక్షణ అనంతరం స్ట్రీట్ లైట్ల నిర్వహణ, బస్తీ దవాఖానాలలో ప్యారా మెడికల్‌గా ఉపాధి పొందే అవకాశం ఉందని, అర్హత గల వారందరిని భర్తీ చేస్తామన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్.పి శ్రీనివాస్, హార్టికల్చర్ ఆఫీసర్ డా. సునంద, అడ్మినిస్ట్రేషన్ జె.సి శ్రీనివాస్, ఎన్.జి.ఓలు, వివిద ట్రాన్స్ జెండర్స్ అసోసియేషన్స్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## బల్కంపేట ఎల్లమ్మ పోచమ్మ అమ్మవారి హుండీ లెక్కింపు

**సంజీవరెడ్డి నగర్, మే 14 ప్రభాతవార్త:** బల్కంపేట ఎల్లమ్మ పోచమ్మ ఆలయంలో గురువారం హుండీ లెక్కింపు జరిగింది. హుండీ లెక్కింపు ఆలయ ఈఓ బి.కృష్ణ , ఆలయ చైర్మన్ సాయిబాబా గౌడ్‌ల ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు జరిగింది. ఈ హుండీ లెకి ్కంపులో సాదారణ హుండీలో 48,78,340 రూపాయలు, అన్నదానం హుండీ నుంచి 1లక్ష 46 వేల 313 రూపాయలు, మొత్తం హుండీ లెక్కించగా 50,24,653 రూపాయలు రాగా, విదేశీ కరెన్సీ యూఎస్ డలర్స్77, డిఐ ఆర్ 1, యూరో 230, సౌది దినాన్స్ 48, మిక్స్‌డ్ గోల్డ్ 11 గ్రామ్స్761 మిల్లీగ్రామ్స్, సిల్వర్ 02 కేజీ 120 గ్రామ్స్ వచ్చినట్లు ఆలయ ఈఓ,చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ శ్రీదేవి, ఆలయ సూపరిండెంట్ హైమావతి, ఆలయ సిబ్బంది బత్తులు, బ్యాంక్ అఫ్ భరోడా ఎస్. ఆర్.నగర్ అధికారులు పాల్గొన్నారు.




బల్కంపేట ఎల్లమ్మ పోచమ్మ ఆలయంలో హుండీ లెక్కిస్తున్న దృశ్యం

# అవినీతికి కేరాఫ్ జిహెచ్ఎంసి "ఇంజనీరింగ్ "

-కాంట్రాక్టర్లతో పలువురు అధికారులు కుమ్మక్కు పనులు
-పూర్తికాకముందే పూర్తయినట్లు బిల్లులు
-విజిలెన్స్ విచారణలో భయటపడ్డ నిజాలు
-మొత్తం 23పనుల్లో లోపాలు గుర్తింపు
-అధికారులు,కాంట్రాక్టర్లపై చర్యలకు ఉన్నతాధికారులు రెడీ







**హైదరాబాద్, మే 14,ప్రభాతవార్త:** జీహెచ్ఎంసీలోని పలు విభాగాలు అవినీతికి కేరాఫ్‌గా మారాయి. ముఖ్యంగా ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి కార్యక్రమాల్లో కీలకంగా వ్యవహరించే ఇంజనీరింగ్ విభాగంలో పలువురు అధికారుల పనితీరుతో ఆవిభాగం మొత్తంపై అవినీతి మరక పడుతుంది. కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించాలన్నా, టెండర్లు పొందిన సంస్థలైనా తమ పనులు కావాలంటే ఈవిభాగంలోని కొంతమంది అధికారులకు పర్సంటేజీ చెల్లించాల్సిందే..లేనిపక్షంలో నెలల కొద్ది ఆఫీసుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి నెలకొంది. అలాగే తమ బినామీ కాంట్రాక్టర్లకు పనులు అప్పజెప్పి చేయని పనులకు సైతం బిల్లులు చెల్లించిన పరిస్థితి ఉంది. కొద్దిరోజుల క్రితం 2021 నుంచి 2023 వరకు చేపట్టిన పలు పనుల బిల్లుల ఆమోదం కోసం అప్పటి కమిషనర్ ఇలంబర్తి వద్దకు అధికారులకు ఫైల్ తీసుకెళ్లగా అందులో అవకతవకలున్నాయన్న అనుమానంతో కమిషనర్ విజిలెన్స్ విచారణకు ఆదేశించారు. అందులో ముఖ్యంగా 2021-22, 2022-23 ఆర్థిక సంవత్సరాలకు చెందిన 10శాతం బిల్లులపై విచారణ చేయించారు. ఈసందర్భంగా గత మూడు నెలలపాటు విచారణ చేసిన విజిలెన్స్ విభాగం ఆఎంక్వైరీ రిపోర్టును ఇటీవల కమీషనర్‌గా వచ్చిన ఆర్వీ కర్ణన్‌కు అందించారు. దాదాపు 23 పనుల్లో లోపాలు ఉన్నాయని పనులు పూర్తికాకపోయినా.. అయిపోయినట్లు రిపోర్ట్‌లు ఇచ్చినట్లు గుర్తించారు.

**విజిలెన్స్ విచారణలో భయటపడ్డ నిజాలు..**

జీహెచ్ఎంసీ కాంట్రాక్టర్లు, ఇంజనీర్లు కుమ్మక్కై బరితెగించారు. రోడ్లు వేయకుండానే వేసినట్లు, పనులు చేయకుండానే చేసినట్లుగా.. కేటాయించిన పనుల్లో సగం కూడా పూర్తి చేయకుండానే అయిపోయినట్లుగా ఉన్నతాధికారులకు ఫైల్స్ పంపుతున్నారు.. ఇందుకు ఇంజనీరింగ్ అధికారులు భారీ స్థాయిలో మామూళ్లు తీసుకుంటున్నట్లు సమాచారం. ముఖ్యంగా ఖైరతాబాద్ జోన్ లోని ఎల్లారెడ్డిగూడ, కేశవ కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీలో 15 లక్షలతో చేపట్టిన ప్రహరీ నిర్మాణం పూర్తికాకపోయినా పూర్తయినట్లు బిల్లు పెట్టారు.. అలాగే 19 లక్షల 85 వేలతో శివరాంపల్లి న్యూ వీకర్ సెక్షన్ కాలనీలో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులు సగం పూర్తికాగా మొత్తం పూర్తయినట్లు బిల్లులు పెట్టారు. 5కోట్ల 95 లక్షలతో బహదూర్‌పుర, అలియాబాద్ లో చేపట్టిన వరద నీటి నాలా నిర్మాణ పనులు మొదట్లోనే నిలిచిపోయాయి. అయినా 58 లక్షల బిల్లులు చెల్లించాలని ఇంజినీర్లు సిఫార్సు చేశారు. 59 లక్షలతో చేపట్టిన మోండా మార్కెట్ డివిజన్ టీచర్స్ కాలనీ పాలిటెక్నిక్ కళాశాల వద్ద వీడీసీసీ రోడ్డు నిర్మాణ పనులు పూర్తికాలేదు. అయినప్పటికీ పూర్తయినట్లు బిల్లులు పెట్టారు. అలాగే 4 లక్షలతో బేగంపేట పాంటలూన్స్ నుంచి మయూరి అపార్ట్మెంట్ వరకు వీడీసీసీ రోడ్డు నిర్మాణ పనులు సగం కూడా పూర్తవ్వలేదు.. అయినప్పటికీ 64లక్షల 56 వేల బిల్లులు పెట్టారు. మార్నింగ్ స్టార్ హోటల్ నుంచి రెయిన్ బజార్ వరకు 9 భవనాలను కూల్చాల్సి ఉండగా.. ఆరింటిని కూల్చినట్లు ఇంజినీర్లు 2లక్షల 13 వేల బిల్లు పెట్టారు. కానీ క్షేత్రస్థాయిలో మూడింటినే కూల్చారు. కోటి 75 లక్షలతో శేరిలింగంపల్లి డివిజన్ పాపిరెడ్డికాలనీలో మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణానికి ఇంజినీర్లు 69లక్షల బిల్లులను ఆమోదించగా, పనులు ఆ స్థాయిలో పూర్తి కాలేదు. కోటి 82 లక్షలతో పటాన్‌చెర్వు సర్కిల్ భారతినగర్ డివిజన్ లోని ఆదర్శ రైతు బజార్లో చేపట్టిన పునరుద్ధరణ పనులకు ఇంజినీర్లు కోటి 70 లక్షలు చెల్లించాలని బిల్లులు పెట్టారు. కానీ పనులు పూర్తికాలేదు. ఇలా మొత్తం 23 పనుల్లో అవినీతి అక్రమాలు జరిగినట్లు విజిలెన్స్ రిపోర్ట్ లో తేలింది.దీంతో అక్రమాలకు పాల్పడ్డ ఈ 23 పనులకు సంబం ధిచిన వివరాలను ఛీఫ్ ఇంజనీర్‌కి పంపగా ఆయా సర్కిల్స్‌కు పంపించి వివరణ ఇవ్వాలని సంబంధి త అధికారులను ఛీఫ్ ఇంజనీర్ ఆదేశించారు. వాళ్లు ఇచ్చే వివరణ పరిశీలించిన అనంతరం సం బంధిత అధికారులపై చర్యలు తీసుకుని, కాంట్రా క్టర్లను బ్లాక్ లిస్ట్‌లో పెట్టే యోచనలో ఉన్నట్లు తెలుస్తుంది.

# నకిలీ విద్యా సర్టిఫికెట్ ముఠా అరెస్ట్

**-108 నకిలీ విద్య సర్టిఫికెట్లు , 4 సెల్ ఫోన్లు స్వాధీనం**



నకిలీ విద్యా సర్టిఫికెట్లను తయారుచేసి అమ్ముతున్న ముఠాను అరెస్టు చేసిన పోలీసులు.

**మెహదీపట్నం, మే 14, ప్రభాతవార్త :** గుట్టుచప్పుడు కాకుండా నకిలీ విద్య సర్టిఫికెట్లను అమ్ముతున్న రాకెట్ ముఠాను పక్క సమాచారంతో సౌత్ ఈస్ట్ జోన్ టాస్క్ ఫోర్స్ టీం మెహదీపట్నం పోలీసులు సంయుక్తంగా దాడులు చేసి పట్టుకున్న సంఘటన మెహిదీపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. టాస్క్ ఫోర్స్ డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ హైదరాబాద్ అండే. శ్రీనివాసరావు వివరాలను వెల్లడించారు. చంద్రాయన గుట్ట పూల్ బాగ్ ప్రాంతానికి చెందిన మహమ్మద్ హుస్సేన్ (54) ఎడ్యుకేషనల్ కన్సల్టెన్సీ, టోలిచౌకి ప్రాంతానికి చెందిన మహమ్మద్ నాసిర్ ఖాన్ అలియాస్ నాసిర్ (26) ఐటి ఉద్యోగి, గుడిమల్కాపూర్ ప్రాంతానికి చెందిన మహమ్మద్ అల్ బషీర్ రెహవన్ అలియాస్ సోహెల్ (45) జిమ్ లో శిక్షణ. టోలిచౌకి ప్రాంతానికి చెందిన జియాఉర్ రెహమాన్ సిద్ధికి. వీరందరూ కలిసి వివిధ విశ్వవిద్యాలయాలకు చెందిన నకిలీ విద్యా ధ్రువపత్రాలు సర్టిఫికెట్స్ ను అమ్ముతారు. అయితే పక్కా సమాచారం మేరకు సౌత్ ఈస్ట్ జోన్ టాస్క్ ఫోర్స్ బృందం తోపాటు మెహిదీపట్నం పోలీసులు సంయుక్తంగా మహమూద్ హుస్సేన్, మహమూద్ నాసిర్ ఖాన్, బషీర్ రెహమాన్, జియోఉర్ రెహమాన్ సిద్ధికి కలసి మెహిదీపట్నం పిఎస్ పరిధిలో ఫస్ట్ లాన్సర్ లోని ఈద్గా గ్రౌండ్లో ప్రభుత్వ పాఠశాల సమీపంలో నకిలీ సర్టిఫికెట్లను పంపిణీ చేస్తున్నట్లు పక్క సమాచారం రావడంతో వీరందరినీ పోలీసులు పట్టుకున్నారు. ఈ నలుగురు వ్యక్తులను పట్టుకుని విచారించగా 108 వివిధ విశ్వవిద్యాలయాల నకిలీ విద్య సర్టిఫికెట్లను స్వాధీనం చేసుకున్నారు. అయితే మహమ్మద్ మూజిక్ హుస్సేన్ నకిలీ విద్యా సర్టిఫికెట్లను మహమ్మద్ నాసిర్ కు అందిస్తున్నాడని, వీరికి మధ్యవర్తులుగా మహమ్మద్ అల్ బషీర్ రెహమాన్, జియో రెహమాన్ సిద్ధికి ద్వారా కావలసిన వారికి వేల రూపాయలలో సర్టిఫికెట్లు అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. అయితే ఈ సర్టిఫికెట్లను పశ్చిమ బెంగాల్లోని కలకత్తాలోని మనోజ్ విశ్వాస్, మీరట్ లో రవీందర్, ఉత్తర ప్రదేశ్ లోని ముఖేష్ అజయ్ ఈ సర్టిఫికె ట్లను తయారుచేసి వీరికి ఇస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మీరు పరార్ లో ఉన్నట్లు తెలిపారు. టాస్క్ ఫోర్సు సీఐ సైదా బాబు, మెహిదీపట్నం పిఎస్ సిఐ మల్లేష్ పర్యవేక్షణలో ఎస్సైలు కవియోద్దీన్, సాయిరాం, మధు, శ్రీనివాస్ రెడ్డి పోలీస్ సిబ్బందితోపాటు ఈ కేసును చేదించినట్లు తెలిపారు.

# గౌరవ సూచకంగా రైల్వే స్టేషన్లను అలంకరించిన దక్షిణ మధ్య రైల్వే



కాచిగూడ రైల్వే స్టేషన్‌ను మూడు రంగులతో అలంకరించిన రైల్వే

**తార్నాక, మే 14 ప్రభాతవార్త :** సింధూర్ ఆపరేషన్ సమయంలో భారత సైన్యం ప్రదర్శించిన అజేయమైన ధైర్యం మరియు పరాక్రమానికి గౌరవసూచకంగా దేశవ్యాప్తంగా ఉన్న రైల్వే స్టేషన్లు ప్రకాశవంతమైన నివాళిలో వెలిగిపోయాయి. దేశ ధైర్య సైనికుల పట్ల తన ప్రగాఢ కృతజ్ఞతను తెలియజేయడానికి భారత రైల్వేలు ఈ ప్రత్యేకమైన కార్యక్రమాన్ని నిర్వహించాయి. కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు,గుజరాత్ నుండి అస్సాం వరకు, భారతదేశం అంతటా స్టేషన్లు దేశభక్తి స్ఫూర్తి యొక్క ప్రత్యేక తరంగాన్ని చూశాయి. త్రివర్ణ పతాకం యొక్క శక్తివంతమైన రంగులలో స్నానం చేయబడిన రైల్వే స్టేషన్లు ఆత్మను కదిలించే దేశభక్తి దృశ్యాలతో సజీవంగా మారాయి, ప్రతి చూపరుడి హృదయంలో జాతీయ గర్వం యొక్క లోతైన భావాన్ని తిరిగి రగిలించాయి. భారతీయ రైల్వేలు సింధూర్ విజయ గాథను ప్రతి పౌరుడి దగ్గరకు తీసుకెళ్లడానికి, దేశంలోని వివిధ ప్రాంతాలలో తిరంగ యాత్రలను (జెండా కవాతులు) నిర్వహించాయి. ఈ కవాతులు ప్రజల జాతీయ భావాన్ని మరియు సాయుధ దళాల పట్ల గౌరవాన్ని మరింత బలోపేతం చేశాయి. యాత్రలకు అనుబంధంగా, అనేక రైల్వే స్టేషన్లలో ప్రభావవంతమైన వీధి నాటకాలు (నుక్కడ్ నాటకాలు) ప్రదర్శించబడ్డాయి. ఆపరేషన్ సిందూర్ యొక్క స్ఫూర్తి మరియు ప్రాముఖ్యతను ప్రజలకు దగ్గరగా మరియు శక్తివంతమైన రీతిలో తీసుకువచ్చాం.భారత రైల్వేలు చేపట్టిన ఈ చొరవ మన సాయుధ దళాల వీర యోధులను సత్కరించడమే కాకుండా, సాధారణ ప్రజలను ఆపరేషన్ సిందూర్ అద్భుతమైన వీర గాథతో అనుసంధానించింది. దేశంలోని ప్రతి పౌరుడు మన ధైర్య సైనికులతో భుజం భుజం కలిపి నిలబడతారనే వాస్తవాన్ని ఈ కార్యక్రమం ప్రతిబింబిస్తుంది. పహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత ప్రారంభించబడిన ఆపరేషన్ సిందూర్ భారత సైనిక చరిత్రలో ఒక ప్రకాశవంతమైన అధ్యాయం. ఇది రాబోయే తరాలకు స్ఫూర్తినిస్తూనే ఉంటుందని రైల్వే అధికారులు పేర్కొన్నారు.





స్టేషన్ పరిసర ప్రాంగణంలో భారతీయ జెండాలతో కవాతు నిర్వహించి అధికారులు సిబ్బంది

## స్మశాన వాటికలలో మౌలిక సదుపాయాలు కల్పించడానికి కృషి

- కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మీ



స్మశాన వాటికలో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మీ

**మలక్ పేట ,మే 14, ప్రభాతవార్త:** స్మశాన వాటికలో మౌలిక సదుపాయాలు కల్పించడానికి కృషి చేస్తున్నామని ముసారంబాగ్ డివిజన్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మీ పేర్కొన్నారు. ముసారాం బాగ్ లోని హిందూ స్మశాన వాటికలో అభివృద్ధి పనులను ఆమె ప్రారంభించారు. నూతన విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయించడం కోసం రూ .90 వేలతో 15 విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్మశాన వాటికలో చీకటి లేకుండా మొత్తం వెలుతురు ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులు ,సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో లైన్ ఇన్ స్పెక్టర్ దుర్గారావు, లైన్ మెన్ సురేష్, స్మశాన వాటిక నిర్వాహకూ బలవంత్, జగన్, స్థానికులు నరసింహ, శంకర్, మల్లేష్, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా ప్రారంభమైన శ్రీ త్రినేత్ర ఆంజనేయ స్వామి జాతర



ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి తదితరులు

**వనస్థలిపురం. మే.14.ప్రభాతవార్త :** బి.యన్.రెడ్డి.నగర్ డివిజన్ లోని సాహెబ్ నగర్ లో గల శ్రీత్రినేత్ర ఆంజనేయ స్వామి ఆలయంలో స్వామివారి జాతర బుధవారం ఘనంగా ప్రారంభమైనది. ఆలయ పూజారులు సాంప్రదాయ బధంగా స్వామి వారికి పూజలు నిర్వహించారు. ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఆలయానికి విచ్చేసి అంజన్నను దర్శించుకున్నారు. అనంతరం ఆలయ ఈ.ఓ.మురళీ కృష్ణ ఎమ్మెల్యే ను శాలువాతొ సత్కరించారు. ఈకార్యక్రమంలో ముద్దగౌని చంద్రకాంత్ గౌడ్,సుమన్ గౌడ్,సుధాకర్ యాదవ్,నక్క వెంకటస్వామి యాదవ్,నాగరాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఆకస్మిక తనిఖీ



**తుర్కయంజాల్ మే 14 ప్రభాతవార్త :**
ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య పేర్కొన్నారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ తొర్రూర్ గ్రామంలో అదేవిధంగా గోరెల్లి, బండ రవీర్యాల ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన తెలంగాణ రాష్ట్ర కోఆపరేటివ్ బ్యాంక్ వైస్ చైర్మన్, డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య , వారు మాట్లాడుతూ కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఏర్పడిన సమస్యలను తక్షణమే పరిష్కరించాలంటూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి , ఈ ధాన్యం కొనుగోలుపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని, రైతులకు ప్రోత్సాహకంగా సన్న వోడ్లకి ప్రతి టోన్నుకు రూ.500 బోనస్ ఇస్తున్నట్లు తెలిపారు. తనిఖీ అనంతరం రైతులతో సమావేశమై, రైస్ మిల్లర్ల యాజమాన్యంతో ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు

### త్రినేత్ర అంజన్నను దర్శించుకున్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి



ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి.

**వనస్థలిపురం. మే.14.ప్రభాతవార్త :** బి.యన్.రెడ్డి.నగర్ డివిజన్ లోని సాహెబ్ నగర్ లో గల శ్రీ త్రినేత్ర ఆంజనేయ స్వామి జాతరలో స్థానిక కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పాల్గొని శ్రీ త్రినేత్ర ఆంజనేయ స్వామి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులకు ఎల్లవేళలా భగవంతుని కృపా కటాక్షయాలు ఉండాలన్నారు. ప్రతి ఏటా సాంప్రదాయ బధంగా స్వామివారి జాతర నిర్వహించడం శుభపరిణామం అన్నారు. ఈ సందర్భంగా ఆలయ ఈ.ఓ.మురళి కృష్ణ కార్పొరేటర్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విష్ణువర్ధన్ రావు,కొంగర మహేష్,శివశంకర్ గౌడ్,రాజు గౌడ్, మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### డివిజన్ బిజెపి కమిటీ జాబితా అందజేత



రవీందర్‌రెడ్డికి లిస్టు అందజేస్తున్న జంగారెడ్డి

**ఎల్‌బినగర్, మే 14 ప్రభాతవార్త:**
కొత్తపేట డివిజన్ భారతీయ జనతా పార్టీ డివిజన్ అధ్యక్షులు మంచి రాజేష్‌కుమార్ పర్యవేక్షణలో నూతన డివిజన్ కమిటీలోని పేర్ల జాబితా తయారు చేశారు. డివిజన్ కమిటీ జాబితాలో ఉన్న పూర్తి వివరాలను బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కొత్తపేట డివిజన్ ఇన్చార్జి కళ్లెం రవీందర్‌రెడ్డికి బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బిజెపి అధికార ప్రతినిధి ఎలిమినేటి జంగారెడ్డి, కొత్తపేట డివిజన్ బిజెపి నాయకులు సుందర్‌నారాయణ, వెంకట్‌రెడ్డి, తోట మహేందర్‌యాదవ్, గట్టు మహేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కోహెడలో హైడ్రా కమిషనర్ రంగనాథ్ పర్యటన

**-స్థలాలు కబ్జా చేశారని కొందరు ప్రజావాణిలో ఫిరాదు**
**-స్పందించిన కమిషనర్ స్థలాల పరిశీలన**





**తుర్కయంజాల్ మే 14 (ప్రభాతవార్త :** రంగారెడ్డి జిల్లా అబ్దుల్లా పూర్‌మెట్ మండలం తుర్కయంజాల్ మున్సిపాలిటీ కోహెడ గ్రామం లోని రాజాజీ నగర పేరిట వేసిన లే ఔట్ ను బుధవారం హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... దాదాపు 17 ఎకరాల విస్తీర్ణంలో 190 వరకు ప్లాట్లతో ఉన్న లేఅవుట్ లోని పార్కులు, రహదారులు కలిపేసి సమ్మిరెడ్డిబాల్ రెడ్డి తప్పుడు ధ్రువపత్రాలతో తమ ప్లాట్లను కబ్జా చేశారంటూ అక్కడి ప్లాట్ యజమానులు గతంలో ప్రజావాణిలో ఫిర్యాదు చేసారు ఆక్రమణలను, రహదారులకు అడ్డంగా నిర్మించిన కట్టడాలను హైడ్రా కమిషనర్ తొలగించింది. ప్లాట్ యజమానులు ఊపిరి పీల్చుకున్నారు. మళ్ళీ అక్కడ సమ్మిరెడ్డి బాల రెడ్డి నిర్మాణాలు చేపట్టగా ప్లాట్ యజమానులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. దీంతో సమ్మిరెడ్డి వాళ్ళ మీద దాడి చేసి తరిమేశాడు అని ప్లాట్ యజమానులు ఫిర్యాదు చేయడంతో కమిషనర్ క్షేత్ర స్థాయి పర్యటన చేసి అక్కడ పరిస్థితిని తెలుసుకున్నారు. రాజాజీ నగర లేఔట్ ప్రకారం రహదారులు, పార్కులను కబ్జాల చేరా నుంచి విడిపిస్తామని. ఆక్రమణలకు పాల్పడిన వాళ్ళపై లోతుగా పరిశీలించి వాళ్ళ మీద క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ మాట ఇవ్వడంతో ప్లాట్ల యజమానులు అందరూ ఊపిరి పీల్చుకున్నారు. అనంతరం కొహెడ విలేజ్ లోని కొత్త చెరువును కమిషనర్ సందర్శించారు. చెరువులో తమ స్థలాలు మునిగిపోయాయి అనే పిర్యాదుల విషయమై క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అదేవిధంగా హయత్ నగర్ సిఐ పై హైడ్రా కమిషనర్ ఫైర్ అయ్యారు కోహెడ లోని తమ సలాలు కబ్జా చేశారని కొందరు ప్రజావాణిలో ఫిర్యాదు ప్లాట్ల యజమానులపై అక్కడ మారునా ఆయుధాలతో ప్లాట్ల యజమానులపై దాడి చేసిన ఎందుకు కేసు నమోదు చేయలేదని సీఐనీ నిలదీశారు. వారిపై వెంటనే కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించాలని సూచించారు బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామని హైడ్రా కమిషనర్ ఏవి రంగనాథ్ హామీ ఇచ్చారు

## రూ.4 కోట్లతో డ్రైనేజీ సమస్య పరిష్కారం : రజితరెడ్డి

**ఉప్పల్, మే 14 ప్రభాతవార్త :** ఉప్పల్ డివిజన్‌లో డ్రైనేజీ సమస్య శాశ్వత పరిష్కారానికి రూ.4 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు స్థానిక కార్పొరేటర్ మందముల రజిత పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం డివిజన్ పరిధిలోని ఆనంద్‌నగర్, పద్మావతికాలనీ, సెవెన్‌హిల్స్ కాలనీ, వెంకటేశ్వరకాలనీలో రూ.4 కోట్ల వ్యయంతో డ్రైనేజీ పనులు చేపట్టినట్లు తెలిపారు. సిఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. డ్రైనేజీ సమస్య పూర్తి స్థాయిలో పరిష్కారం అవుతుందన్నారు. డివిజన్‌ను అభివృద్ధి పథంలో నడిపించేందుకు తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు. సమస్య పరిష్కారానికి కృషి చేసిన కాంగ్రెస్ నేతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ సత్యనారాయణ, ఎఎంహెచ్ఒ డా.రంజిత్, కాలనీ నేతలు ఎం.మోహన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, బాకారం లక్ష్మణ్, శ్రీధర్‌గుప్త, నరసింహాచారి, అంజిరెడ్డి, భానుప్రకాష్, తుమ్మల దేవిరెడ్డి, సల్ల ప్రభాకర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, శ్రీనివాస్, ఎల్లయ్య, సత్తయ్య, తుమ్మల దేవేందర్‌రెడ్డి, వెంకటేష్‌గౌడ్, సాంబశివుడు, బొడిగె మల్లేష్, మురళీ, అంజయ్య, విజయేందర్‌రెడ్డి, కొండల్‌రెడ్డి, రామకృష్ణగౌడ్, నరసింహారెడ్డి, రాములు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.



ఉప్పల్ ఆనంద్‌నగర్‌లో డ్రైనేజీ సమస్య పరిశీలిస్తున్న కార్పొరేటర్ ఎం.రజితరెడ్డి తదితరులు

## కాంగ్రెస్ పదవులు ఆశించే వారు దరఖాస్తు చేసుకోండి : కెఎల్ఆర్

**సరూర్‌నగర్, మే 14 ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన బ్లాక్, డివిజన్, మండల స్థాయి పదవులను ఆశించే వారు ఈ నెల 17వ తేదీ శనివారం లోగా దరఖాస్తు చేసుకోవాలని మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ పార్టీ ఇంఛార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి సూచించారు. నియోజకవర్గంలోని బడంగ్‌పేట్, మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్లు, జల్‌పల్లి, తుక్కుగూడ మున్సిపాలిటీలు, మహేశ్వరం, కందుకూరు మండలాలు, సరూర్‌నగర్, ఆర్‌కెపురం జిహెచ్ఎంసి డివిజన్లకు సంబంధించి పదవుల భర్తీ త్వరలో జరుగుతుందని ఆయన వెల్లడించారు. పార్టీ అధిష్టానవర్గం సూచనల మేరకు బ్లాక్, మండల, కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, డివిజన్ల పదవులను భర్తీ చేస్తామని ఆయన తెలిపారు. ఈ మేరకు పార్టీ పదవుల పట్ల ఆసక్తి ఉన్న వారు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ తరపున ముద్రించిన దరఖాస్తు ఫారం (ప్రొఫైల్ ఫారం) పూర్తి చేసి వచ్చే శనివారం లోపు తుకు ్కగూడలోని మహేశ్వరం నియోజకవర్గ కేంద్ర కార్యాలయంలో అందజేయాలని కెఎల్ఆర్ పేర్కొన్నారు. దరఖాస్తు ఫారాలు పార్టీకి సంబంధించిన వాట్సాప్ గ్రూపుల్లో నుండి గానీ లేదా పార్టీ కేంద్ర కార్యాలయంలో గానీ తీసుకోవచ్చని ఆయన సూచించారు.





ప్రకటించిన మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ ఇంఛార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి

## నేటి నుండి గౌరీ నీలకంఠేశ్వ స్వామి సమేత లక్ష్మీ గణపతి దేవాలయ 12వ వార్షికోత్సవాలు

**సరూర్‌నగర్, మే 14 ప్రభాతవార్త:**
మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని శివసాయినగర్ కాలనీలోనున్న శ్రీ గౌరీ నీలకంఠేశ్వర స్వామి సమేత శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయ 12 వార్షికోత్సవాలు గురువారం నుండి ప్రారంభం కానున్నాయి. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం దేవాలయ వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహిస్తుంటారు. ఈ నేపథ్యంలో ఈ నెల 15 నుండి 17వ తేదీ శనివారం వరకు ఆలయ ఛైర్మన్ తీగల సుభాష్‌రెడ్డి ఆధ్వర్యంలో కమిటీ కార్యవర్గం ఆలయ వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించాలని నిర్ణయించింది.

ఈ మేరకు ఆలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో ముస్తాబు చేశారు. వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా 15న గురువారం ఉదయం గణపతి పూజ, సాయంత్రం శ్రీ నీలకం ఠేశ్వర స్వామి కళ్యాణం, 16న శుక్రవారం మహాన్యాస పూర్వక ఏకాదశ వారాభిషేకాలు, జలాధివాసం, సాయంత్రం లక్ష్మీగణపతి అభిషేకం, హోమం, 17న శనివారం ఉదయం సిద్ధి, బుద్ధి, గణపతి కళ్యాణం అనంతరం మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ ఉంటాయి. సాయంత్రం దేవతా మూర్తుల ఊరేగింపు నిర్వహిస్తారు. ఈ మేరకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై ఆలయ వారి ్షకోత్సవాలను విజయ వంతం చేసి స్వామి వార్ల కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ సభ్యుడు ఎంవి కృష్ణారావు తెలిపారు.

## గుండె నొప్పికి గురై కోలుకుంటున్న బిజెపి నేతకు పరామర్శ



బచ్చనమోని కాశీరాం యాదవ్‌ను పరామర్శిస్తున్న కొలన్ శంకర్‌రెడ్డి

**సరూర్‌నగర్, మే 14 ప్రభాతవార్త:**
గుండె నొప్పితో ఆసుపత్రిలో చేరి చికిత్స పొంది కోలుకుంటున్న మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి ఉపాధ్యక్షుడు బచ్చనమోని కాశీరాం యాదవ్‌ను రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యుడు, సింగిల్ విండో మాజీ ఛైర్మన్ కొలన్ శంకర్‌రెడ్డి పరామర్శించారు. జిల్లెలగూ డ దాసరి నారాయణరావు నగర్ కాలనీలోని కాశీరాం నివాసానికి వచ్చిన శంకర్‌రెడ్డి ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం శంకర్‌రెడ్డి మాట్లాడుతూ త్వరితగతిన కోలుకోవాలని ఆకాంక్షించారు. పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బిజెపి కౌన్సిల్ మెంబర్ కోడూరు సోమేశ్వర్, రాష్ట్ర దళితమో ర్చా సీనియర్ నాయకుడు సూల ప్రభాకర్, మీర్‌పేట్ కార్పొరే షన్-2 బిజెపి అధ్యక్షుడు తులసి ముఖేష్ ముదిరాజ్, నాయకులు గాజుల మధు, జగన్ ముదిరాజ్, వలభోజు గోపినాథ్, తుమ్మల రమేష్ ముదిరాజ్‌లతో పాటు జిల్లెలగూడ పాత గ్రామ పంచాయతీ మాజీవార్డు మెంబర్ బచ్చనమోని నర్సింహ యాదవ్ పాల్గొన్నారు.

## 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి: సిఐటియు

**సరూర్‌నగర్, మే 14 ప్రభాతవార్త:** ఈ నెల 20వ తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో విజయవంతం చేయాలని సిఐటియు నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం కార్పొరేషన్ కార్యాలయం ఎదుట సమ్మెకు సంబంధించిన పోస్టర్‌ను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సమ్మెకు ప్రజలు, కార్మికులు మద్దతునిచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాలాపూర్ మండల సిఐటియు అధ్యక్షుడు దాసరి బాబు, గౌరవాధ్యక్షుడు యాదగిరిచారి తో పాటు ధనంజయ, వెంకయ్య, నర్సింహ, మల్లికార్జున్, కార్పొరే షన్ సానిటరీ సూపర్‌వైజర్లు గొట్టె బాలకృష్ణ, దాసరి రంజిత్, దాసరి జీవన్, కొమ్మిని మహేందర్, కార్మికులు యాదయ్య, నర్సింహ, తులసయ్య, ప్రభాకర్, శ్రీకాంత్, సీతయ్య, శ్రీధర్, రవి, అరుణ, బుచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

### జిల్లెలగూడ సిపిఐ శాఖ నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక





సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రవీంద్రచారితో జిల్లెలగూడ నూతన కార్యవర్గం

**సరూర్‌నగర్, మే 14 ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలంలోని జిల్లెలగూడ సిపిఐ కార్యదర్శిగా రమావత్ పాండు నాయక్ ఎన్నికయ్యారు. పార్టీ సీనియర్ నాయకుడు కామ్రేడ్ దశరథ అధ్యక్షతన జరిగిన జిల్లెలగూడ సిపిఐ మహాసభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆందోజు రవీ ంద్రచారి సమక్షంలో జిల్లెలగూడ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు కార్యదర్శిగా పాండునాయక్, సహాయ కార్యదర్శులుగా బ్రహ్మాచారి, ఎం.కృష్ణ, కౌన్సిల్ సభ్యులుగా దశరథ, శ్రీనివాస్, కె.పద్మ, జంగయ్య, జర్పుల శివనాయక్, పద్మతో పాటు ఇద్దరు కో-ఆప్షన్ సభ్యులతో కూడిన పదకొండు మంది ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం రవీంద్రచారి మాట్లాడుతూ ప్రజా సమ స్యలపై పోరాడే వారిదే ఎర్ర జెండా అని స్పష్టం చేశారు. ప్రజా పోరా టలకు పార్టీ నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.

### డ్రైనేజీ సమస్య పరిష్కారానికి చర్యలు : అకారపు అరుణ్



రామంతాపూర్ వాసవినగర్‌లో డ్రైనేజీ సమస్య పరిశీలిస్తున్న యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అకారపు అరుణ్ తదితరులు

**రామంతాపూర్, మే 14 ప్రభాతవార్త :** రామంతాపూర్ నవరంగ్ గూడ, వాసవినగర్ కాలనీలో డ్రైనేజీ సమస్య పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటున్నామని ఉప్పల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అకారపు అరుణ్ పటేల్ పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం జలమండలి మేనేజర్ రవీందర్, కిషన్ తదితరులతో కలిసి పలు కాలనీలలో పర్యటించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ కాలనీలో డ్రైనేజీ సమస్య పరిష్కారానికి అధికారులు తగు చర్యలు తీసుకుంటున్నారని, కాలనీలో కొత్త డ్రైనేజీ ఏర్పాటు చేయిస్తున్నామని తెలిపారు. సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు బిళ్లకంటి యాదయ్య, జిల్లా కార్యదర్శి కిషోర్, జహంగీర్, లక్ష్మి, పాషా, లింగారెడ్డి, సంపత్, నగేష్, ప్రేమలత, పలువురు కాలనీ నేతలు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో అమ్మవారి బ్రహ్మోత్సవాలు

**ఎల్‌బినగర్, మే 14 ప్రభాతవార్త:**
కొత్తపేట డివిజన్ వినాయక్‌నగర్‌లో శ్రీబంగారు గవ్వల రేణుకాఎల్లమ్మ 15వ వార్షిక బ్రహ్మోత్సవ కళ్యాణ మహోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఉత్సవాలలో రంగారెడ్డి అర్బన్ జిల్లా మాజీ అధ్యక్షుడు సామ రంగారెడ్డి, కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్‌కుమార్ పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయం చైర్మన్ కట్ట వెంకటేశంస్వామి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సాయినాథ్‌గౌడ్, తోట మహేందర్‌యాదవ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



పూజలో పాల్గొన్న రంగారెడ్డి, పవన్‌కుమార్

## లేబర్ కోడ్ వెంటనే రద్దు చేయాలి: భూపాల్

**ఎల్‌బినగర్, మే 14 ప్రభాతవార్త:**
కార్మికులను బానిసలుగా మార్చే విధంగా ఉన్న నాలుగు లేబర్‌కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ డిమాండ్ చేశారు. ఈనెల 20న జరిగే సమ్మెలో వలస కార్మికులందరూ పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. వలస కార్మికులకు సంక్షేమ పథకాలు అందక చాలా దుర్భర పరిస్థితి ఎదుర్కొంటుందని, వారు చేసే కష్టం ఇంటి అద్దెలకే సరిపోవటం లేదని, వలస కార్మికులందరికీ డబల్ బెడ్ రూములు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే లేబర్ కోడ్ ను రద్దుచేసి కార్మికుల ప్రయోజనకరంగా ఉన్న చట్టాలను అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కీసర నర్సిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు ఆలేటి ఎల్లయ్య, చింతపల్లి కృష్ణయ్య, సుధీర్, దయానంద్, రాజకుమార్, దిగంబర్, సచిన్, తదితరులు పాల్గొన్నారు.



కార్మికులతో మాట్లాడుతున్న భూపాల్

## సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న మద్దిలేటి

**ఎల్‌బినగర్, మే 14 ప్రభాతవార్త:** మే 20వ తేదీన జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఎల్బీనగర్ సర్కిల్ కార్యాలయం వద్ద ఏఐటియుసి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటియుసి మున్సిపల్ సంఘం ఎల్బీనగర్ జోన్ ప్రధానకార్యదర్శి ఎం.మద్దిలేటి మాట్లాడుతూ దేశంలో ఎన్నో పోరాటాలు, ప్రాణత్యాగాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టలలో 29 చట్టాలను తీసేస్తూ నాలుగు కోడ్‌లను తొలగించి కోట్ల మంది మనోభావాలు దెబ్బతీసే విధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు. పని గంటలు పెంచుతూ ఈఎస్ఐపిఎఫ్ సౌకర్యాలు కల్పించకుండా, కనీస వేతనాలు అమలు చేయకుండా, సుప్రీంకోర్టు తీర్పును పట్టించుకోకుండా, ధరలు విపరీతంగా పెంచుతున్నారన్నారు. మే 20వ తేదీన దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హడాల రాజు, శ్రీకాంత్, రమేష్, ఎట్టెమ్మ, వీరమని, వెంకటమ్మ, ఐలమ్మ, అండాలు, సుజాత, రాలమ్మ, కిష్టమ్మ, మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

## న్యూ సైదాబాద్ కాలనీలో సిసి రోడ్ల నిర్మాణం

**సైదాబాద్, మే 14 ప్రభాతవార్త:**
న్యూ సైదాబాద్ కాలనీలో రూ.25 లక్షల వ్యయంతో చేపడుతున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలలో మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యతను ఇస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో బసవేశ్వరరావు, మదన్మోహన్, విష్ణువర్ధన్‌రావు, హనుమంత రావు, దీపక్, రజిత, అనిత, లక్ష్మి, మాధురి, విజయలక్ష్మి, అరుణ, రూప. లక్ష్మి పాల్గొన్నారు.



రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి

## ప్రజల కోసం పనిచేసే వారికి గుర్తింపు : హరీష్‌రావు

**ఉప్పల్, మే 14 ప్రభాతవార్త :**
ప్రజల కోసం పనిచేసే వారికి తగు గుర్తింపు ఉంటుందని మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు పేర్కొన్నా రు. ఈ మేరకు బుధవారం ఉప్పల్ డివిజన్ బిఆర్ఎస్ సీనియర్ నేత పిల్లి నాగరాజు జన్మదినం సందర్భంగా పలు ప్రాంతాల్లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప్పల్ డివిజన్‌లో కేక్ కట్ చేసి సంబరాలు చేశారు. అనంతరం అనాధ ఆశ్రమంలో పేదలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రజల కోసం పాటుపడే వారికి తగు గుర్తింపు ఉంటుందని, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని సూచించారు. కార్పొరేటర్‌గా బన్నాల గీత సేవలు అభినందనీయమని, ప్రజా సమస్యల పరి ష్కారానికి మరింత కృషి చేయాలని పలువురు నేతలు సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ పార్టీ నేతలు,కాలనీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



మాజీ మంత్రి హరీష్‌రావును కలిసి అభినందనలు తెలుపుతున్న బిఆర్ఎస్ పార్టీ నేత పిల్లి నాగరాజు తదితరులు

## అర్హులందరికి రేషన్‌కార్డులు ఇవ్వాలి : బిజెపి

**ఉప్పల్, మే 14 ప్రభాతవార్త :**
అర్హులైన పేదలందరికి కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని బిజెపి డివిజన్ అధ్యక్షుడు మార్నెని పణీందర్ పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం పలువురు బిజెపి నేతలతో కలిసి ఉప్పల్ ఎఎస్ఒ సంధ్యను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఉప్పల్ సర్కిల్‌లో అర్హులైన పేదలు రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నారని, వారికి తప్పనిసరిగా కొత్త కార్డులు మంజూరు చేయాలని కోరారు. అదే విధం గా ప్రభుత్వ కార్యాలయంలో విధిగా ప్రధని మోడీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చిత్రపటాలు ఉండాలని సూచించారు. ఎఎస్ఒ సంధ్య మాట్లాడుతూ ఉప్పల్ సర్కిల్‌లో కొత్తగా 20585 కొత్త దరఖాస్తులు వచ్చాయని, ఇప్పటికే 426 మందికి కార్డులు జారీ చేశామని తెలిపారు. మిగిలి వారికి కూడా కార్డులు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నేతలు తీగ విఠల్‌రావు, దువ్వాల రమేష్, తాళ్లపల్లి శ్రీనివాస్‌గౌడ్, అడెపు రమేష్, స్వామిగౌడ్, రాజుచారి పాల్గొన్నారు.



ఉప్పల్ ఎఎస్ఒ సంధ్యకు వినతి పత్రం అందజేస్తున్న బిజెపి డివిజన్ అధ్యక్షుడు మార్నెని పణీందర్ తదితరులు

### అఖిల భారత సార్వత్రిక సమ్మె పోస్టర్ అవిష్కరణ

**ఉప్పల్, మే 14 ప్రభాతవార్త :** అఖిల భారత సార్వత్రిక సమ్మె పోస్టర్‌ను బుధవారం కార్మిక సంఘాల నేతలు అవిష్కరించారు. సిఐటియు, ఎఐటియుసి, బిఆర్‌టియు సంఘాల ఆధ్వర్యంలో పోస్టర్ అవిష్కరణ నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ అఖిల భారత సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు జె.వెంకన్న, వెం కటేష్, పట్టాబిరామయ్య, ఎఐటియుసి నాయకులు జగ్గారెడ్డి, బిఆర్‌టియు నాయకులు సంపత్‌కుమార్, సైదులు తదితరులు పాల్గొన్నారు.





అఖిల భారత సార్వత్రిక సమ్మె పోస్టర్ విడుదల చేస్తున్న కార్మిక సంఘాల నేతలు